## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న చర్లపల్లి మాజీ సర్పంచ్,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వంగర సత్తయ్యను ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పరామర్శించారు.ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. ఆయన వెంట పుచ్చకాయల నర్సిరెడ్డి , మధుసూదన్‌రెడ్డి, బొల్లు రవీందర్, గుండాల నరేష్, జి.మధు ఉన్నారు.


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
# నల్లగొండ
సోమవారం | మే 27, 2024 | www.navatelangana.com


## గజ్జల రామకృష్ణను పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీపరిధిలోని డాక్టర్స్‌కాలనీకి చెందిన గజ్జల రామకృష్ణ ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన్ను ఇంటి వద్ద పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గాదగోని కొండయ్య, తదితరులు ఉన్నారు.

# నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఏర్పాటు పూర్తి
- ఓట్ల లెక్కింపు ఇలా
- 605 పోలింగ్ కేంద్రాలు.. 4.61 లక్షల ఓటర్లు

నవతెలంగాణ-నల్లగొండటౌన్




ఖమ్మం,వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక సోమవారం (మే 27న ) జరగనుంది. ఈ ఉపఎన్నిక నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు ఎన్నికల అధికారులు పూర్తి చేశారు. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.నల్గొండ జిల్లాలో మొత్తం.80871 ఓట్లు గలవు, దీనిలో 51560 ఓట్లు పురుషులవి, 29317 ఓట్లు మహిళలు ఇవి కలవు. ఆదివారం పోలింగ్ కు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి అధికారులు పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. జూన్ 5వ తేదీన ఈ ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. సాధారణ ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు వేరుగా ఉంటుంది. ఖమ్మం,నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల బరిలో మొత్తం 52 అభ్యర్థులు పోటీపడుతున్నారు.

**ఓట్ల లెక్కింపు ఎలా ఉంటుందంటే... !**

జనరల్ ఎలక్షన్స్‌లో ఓట్ల లెక్కింపు సులభంగా ఉంటుంది. ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థుల్లో ఎవరికి ఎక్కువ ఓట్లు పోలైతే వారినే విజేతలుగా ప్రకటిస్తారు. కానీ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. చెల్లుబాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వస్తే సదరు వ్యక్తిని విజేతగా ప్రకటిస్తారు. ఈ లెక్క ప్రకారమే ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు, ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థుకు ప్రాధాన్యతల వారీగా ఓటు వేస్తారు. ఓట్ల లెక్కింపులో ముందుగా మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. అందులో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చేదాక లెక్కిస్తారు. ఇప్పటి వరకు ఎవరు మొదటి ప్రాధాన్యత ఓటు లెక్కింపుతో గెలిచినవారు లేరు.

**చెల్లని ఓట్లే...21 వేలు**

2021లో జరిగిన ఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓట్లతోనే బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచారు.ఈ ఎన్నికలో మొత్తం 5 లక్షలా 5వేల ఓటర్లకుగాను 3 లక్షలా87వేల ఓట్లు పోలయ్యాయి. అందులో 21వేల 6వందల ఓట్లు చెల్లలేదు.దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. 2021లో జరిగి ఎన్నికల్లో చెల్లని ఓట్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఎన్నికల అధికారులు ఓటర్లకు కొన్ని సూచనలు జారీ చేశారు.ఓటువేసే సమయంలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు ఎంతమందికైనా ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఓటరు ప్రాధాన్యత ఓట్లు అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయిస్తుంది.

**ఓటర్లు గమనించాల్సిన విషయాలివే....**

బ్యాలెట్ పేపరుపై అభ్యర్థుల అందరి పేర్లు తెలుగు, ఇంగ్లీష్‌లో ఉంటాయి. అభ్యర్థి పేరుకు ఎదురుగా ఉండే బాక్స్‌లో అభ్యర్థికి ఇవ్వదలుచుకున్న ప్రాధాన్యత అంకెను వేయాలి.పోలింగ్ కేంద్రంలో ఎలక్షన్ అధికారులు ఇచ్చే స్కెచ్‌తో మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది.ముందుగా మొదటి ప్రాధాన్యత ఓటును కచ్చితంగా వేయాలి. తర్వాత మిగతా ప్రాధాన్యత ఓటును కచ్చితంగా వేయాలి. తర్వాత మిగతా అభ్యర్థులకు వారి ఇష్టానుసారంగా ప్రాధాన్యత క్రమంలో అంకెలను ఇవ్వాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థికి ఒకే ప్రాధాన్యత ఓటు వేయాలి. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు.అయితే 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. దీంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో పట్టభద్రుల ఉపఎన్నిక వచ్చింది. ఈ ఎన్నికల్లో మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

**ప్రధాన పార్టీల అభ్యర్థులు వీరే...!**

ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు.

**ఎన్నికల బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు...**

ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లా అభ్యర్థులు ఈ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లు ఉన్నారు.వీరిలో2,87,007 మంది పురుషులు, 1,74,794 మంది మహిళలు ఉన్నారు.మొత్తం 63 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.దీంతో ఎమ్మెల్సీ ఉపఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- కేంద్రాలకు చేరిన సామగ్రి, సిబ్బంది
- 144 సెక్షన్ పోలింగ్ కేంద్రం వద్ద అమలు
- తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉపఎన్నికకు సర్వం సిద్ధమైంది.మండలకేంద్రంలో ఎమ్మార్సీ ఆవరణలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశారు.మొత్తం ఓట్లు 2327 565బూత్ లో 727 పురుషులు 434 మహిళలు 566 బూత్‌లో 706 మహిళలు,455 ఉన్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఉపఎన్నికకు సిబ్బంది సామగ్రితో మండల కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని, ఓటింగ్ గదిలో పెన్నులు, మొబైల్ ఫోన్లు, నీళ్ల బాటిళ్లు, ఇంకు బాటిళ్లు నిషేధమని చెప్పారు.భారీ పోలీసు బందోబస్తు. ఎస్సై అంతిరెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.



## అందుబాటులో సబ్సిడీ జీలుగ విత్తనాలు: ఎంఏఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మిర్యాలగూడ మండలం వ్యవసాయ అధికారి జి.సరిత ఆదివారం విలేకరులకు తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుల తయారికి విత్తనాలు దోహద పడతాయని, భూసారాన్ని పెంచుతాయని ఆమె అన్నారు. 30 కిలోల సంచి జీలుగ విత్తనాలు సబ్సిడీ రూ,1, 674లు పోను రూ.1, 116లకు, జనుము 40 కిలోల సంచి రూ.2,172 సబ్సిడీ పోగా రూ.1, 498లకు, పిల్లి పెసర 20 కిలోల సంచి రూ.1626 సబ్సిడీ పోగా రూ.1084లకు రైతులకు ఇవ్వనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ, బి.అన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవచ్చన్నారు. రైతులు తమ పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను సమర్పిస్తే సబ్సిడీ విత్తనాలు రైతు ధరపై విత్తనాలు తీసుకోవచ్చని ఆమె అన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కోమటికుంట తాండాకు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్ బంధువు రామావత్ నాన్కు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆదివారం నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, యూత్ అధ్యక్షులు మెండే సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ పొదిల్ల శ్రీను,నక్క ముత్యాలు, రవి నాయక్, శ్రీకర్ నాయక్, శశిధర్ రెడ్డి,తుడుం రాకేష్, గోపి నాయక్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆదివారం మధ్యాహ్నం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో శబరి ఎక్స్‌ప్రెస్ అనివార్య కారణాల వలన కొన్ని గంటలు స్టేషన్లో ఆగగా ఎవరైనా ఆహారం, మజ్జిగ ఇంకేదైనా పంపిణీ చేయవలసిందిగా సోషల్ మీడియాలో మెసేజ్ రావడంతో స్పందించిన మీల్స్ ఆన్ వీల్స్ టీం.. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, భాస్కర, డైమండ్, సిజెఎస్ఎస్ దివ్యాంగ ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అల్పాహార పంపిణీ చేశారు. అన్నార్తులకి ఆకలి తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ టీం లీడర్స్ బి ఎం నాయుడు, కోల సైదులు ముదిరాజ్, ఏచూరి మురహరి - భాగ్యలక్ష్మి, వాలంటీర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## 42 క్వింటాళ్ల నల్లబెల్లం, పట్టిక పట్టివేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అక్రమంగా తరలిస్తున్న 42 క్వింటాళ్ల నల్లబెల్లం, మూడు క్వింటాళ్ల 60 కేజీల పట్టికను ఎక్సైజ్ అధికారులు పట్టుబడిన ఘటన ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ అధికారి బి సంతోష్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 5:30 సమయంలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గేటు సమీపాన వాహనాలు తనిఖీ చేయగా.. ఓ డీసీఎం వాహనంలో బెల్లం, పట్టిక పట్టుబడ్డాయి. ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీని విలువ సుమారు 7 లక్షల 36 వేల రూపాయలు ఉంటుందని, ఎవరైనా నల్ల బెల్లం పట్టికను తరలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ 1997-99 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా స్నేహితులందరూ తమ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధ్యాపకులను విద్యార్థులు శాలువాలు, మెమంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గూడూరు సుధాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, జానయ్య, భరణి కుమార్, శ్రీనివాస్, రాములు, కృష్ణ, పద్మాచారి, శ్రీనివాసాచారి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి

నవతెలంగాణ-హాలియా

హాలియాలోని ఆంజనేయ రైస్ మిల్ సమీపంలో బొడ్డుపల్లి లింగయ్య గత 20 సంవత్సరాలు నుంచి గంగిరెద్దులు ఆడిస్తూ జీవనం కొనసాగించేవాడు ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన వర్షంకి పిడుగుపడడంతో 80వేల రూపాయల విలువ చేసే గంగిరెద్దు మరణించడంతో లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం తనని ఆదుకోవాలని వాపోయాడు.

## ఫస్ట్‌ఎయిడ్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామంలో చింతల సందీప్‌యాదవ్ ఏర్పాటు చేసిన ఎస్ఎల్ఎన్ స్వామి ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌ను ఆదివారం కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-త్రిపురారం

నేటి నుండి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభంకానున్నాయి. త్రిపురారం మండలం అంజన పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాల్తి తండాలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 20వేల 116 లు ద్వితీయ బహుమతిగా రూ.15వేల 116 తృతీయ బహుమతిగారూ 8 వేల 116 షీల్డ్ కూడా అందించనున్నారు. ఈ కార్యక్రమంలో బాబు నాయక్ చందు నాయక్ రంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యరత్న అవార్డుకు ఎంపికైన శంకరనాయక్

- నిరంతర వైద్యం.. నిరుపేదలకు సేవే లక్ష్యం
- గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- హాలియా, దేవరకొండలో లక్ష్మీవిజయ దవాఖానలు
- అనేక సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-పెద్దవూర



పేదింటి గిరిజన బిడ్డలు కష్టపడి చదివి వైద్య విద్యను పూర్తిచేశారు. విద్యాభ్యాసం అనంతరం సంపాదనను వెతుక్కుంటూ కార్పొరేట్ వైద్య ప్రపంచం వైపు వెళ్లలేదు. తమ భావాలు మర్చి పోకుండా గ్రామీణ బాట పట్టారు. విజయ, శంకర్ నాయక్ దంపతులు. నల్గొండ జిల్లా పెద్దవూర మండలం కుంకు డుచెట్టు తండాకు వ్యవసాయ కుటుంబం రమావత్ భీక్షనాయక్, కమిలీ కుమారుడు శంకర్ నాయక్. పేదకుటుంబం కావడంతో చిన్నప్పటి నుంచి చదువంతా ప్రభుత్వ విద్యా సంస్థలల్లోనే కొనసాగింది. తండ్రి కాయకష్టం చేస్తూ తన కుమారున్ని కష్టపడి మెడిసిన్ పూర్తి చేయించారు. ప్రభుత్వ వైద్యాధికారులుగా నియమితులై సేవలందిస్తూనే నిరుపేదలకు అందు బాటులో ఉండేవిధంగా అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా దేవర కొండ, హాలియాలో లక్ష్మి విజయఫౌండేశన్ స్థాపించి సేవా కార్యాక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్లో సివిల్ అసిసిస్టెంట్ సర్జర్ గా పనిచేస్తున్నారు.అతని సతీమణి విజయ చందంపేట మెడికల్ ఆఫీసర్ గా సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ విశ్రాంతి లేకుండా పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మారు మూల ప్రాంతాల్లో నివసించే పేదలు, గిరిజనులకు వైద్యం అందించాలనే తపనతో దవాఖానలు ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు వైద్యసేవలు అందింస్తున్నారు. అతని వైద్య సేవలు బహుజన సాహితీ అకాడమీ గుర్తించింది.

**జాతీయ వైద్యరత్న అవార్డుకు ఎంపిక**

డాక్టర్ శంకర నాయక్ అందిస్తున్న వైద్య సేవలు, పేదలకు సేవ చేస్తూ తనకున్న దాంట్లో ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఈ సేవలను గుర్తించిన బహుజన సాహితి అకాడమీ వారు జాతీయ వైద్య రత్న అవార్డు 2024 గాను ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మెన్ మరియు బిఎస్‌పి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే నాలుగవ సమావేశం జాతీయ వైద్యరత్న అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్‌లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని డాక్టర్ శంకర తెలిపారు.

## రాకేష్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి

- మాజీ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-మర్రిగూడ



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మర్రిగూడ మాజీ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతం చిన్నాభిన్నమై దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొన్నదని తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికి విద్య, అట్టడుగు వర్గాలకు విద్యాభివృధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని ఎస్సీ ఎస్టీ బిసి.మైనార్టీ జనరల్ వర్గాల విద్యార్థులకు 1022 గురుకు లాలను నెలకొల్పి అందులోను అత్యంత వెనుకబడిన అనాధ బాలలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేసి ప్రవే శలను కల్పించిందన్నారు.

## నిరాశ్రయులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఆదివారం వచ్చిన గాలి దుమారానికి నిరాశ్రయులైన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఇండ్ల రేకులు, పండ్ల తోటల్లో పండ్లు రాలడం, చెట్లు కూలడంతో నష్టపోయిన వారిని వెంటనే ఆదుకోవాలని పేర్కొన్నారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలను వెంటనే ఆదుకొని పూర్తిగా ధ్వంసమైన ఇండ్లని ప్రభుత్వ సొంత ఖర్చులతో నిర్మించాలని, పండ్ల తోటలో విరిగినటువంటి చెట్లకు నష్టపరిహారం చెల్లించాలని, తక్షణ సహాయం కింద ప్రభుత్వం పూర్తిస్థాయిలో సమీక్ష చేసి వారిని వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెం భిక్షం, మండల కమిటీ సభ్యులు బీరెడ్డి సీతారాంరెడ్డి, భీమగాని గణేష్, జంజిరాల ఉమా, పోకలశిధర్, చనగాని వెంకన్న, గండమళ్ళ రాములు, ఆకటి లింగయ్య, గంటకాపు రమణయ్య, ఎండి. లతీఫ్, మంత్రాల మంగమ్మ, తదితరులు ఉన్నారు.

## గీత కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు జినుకుంట్ల వెంకటయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందాడు. దీంతో సమాచారం అందుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం కేఏఎస్ఏ స్థానిక వాలంటీర్లు నాతి గణేష్, కేజీకేఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ బొల్లగొని మల్లమ్మ జంగయ్య గౌడ్ చేతులమీదుగా బాధితుని తల్లి జినుకుంట్ల సత్తెమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశగోని సుధాకర్, మద్దెల శ్రీను, మామిడి ముత్యాలు, బోలగోని బిచ్చయ్య, వెంకన్న ఇతరులు పాల్గొని బాధిత కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి, ముందుకి వచ్చి సహాయం చేసినందుకు కానా సంస్థని సర్పంచ్ బొల్లగొని మల్లమ్మ జంగయ్య గౌడ్ అభినందించారు.

## పెనుగాలుల బీభత్సం

- ఈదురు గాలుల ధాటికి లేచిపోయిన ఇంటి పైకప్పులు
- పులిచర్లలో రెండు గొర్రెలు మృతి

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని బట్టుగూడెం పంచాయతీ పరిధిలోని ముసలమ్మచెట్టు స్టేజివద్ద ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఆదివారం సాయంత్రం బట్టుగూడెంకొత్త గూడెం పెద్దవూర, వీచిన గాలి దుమారం కి ఇంటి పైకప్పులు లేచిపోయాయి. భారీ ఈదురు గాలులకు సుమారు 9 ఇళ్లపై వేసుకున్న సిమెంట్, ఇనుప రేకులు వీధులలో చిందరవందరగా పడిపోయాయి. పలువురు ఇళ్లలో గృహపకరణాలు రోడ్డు బయటికి వచ్చాయి. ముసలమ్మ చెట్టు స్టేజీ వద్ద కూరాకుల వేంకటయ్య ఇంటి రేకులు పూర్తిగా లేచి పోయి దూరంగా పడిపోయాయి. పులిచర్ల గ్రామంలో పిడుగుపాటుకు గుడిపల్లి మండలం కాసారం గ్రామానికి చెందిన గ్రామానికి గొర్రెల కాపరి కి చెందిన రెండు గొర్లు మృతి చెందాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.అక్కడక్కడ రోడ్డుకు అడ్డంగా చెట్లు కూలడంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. అధికారులు సత్వరమే చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరా చేశారు.

## నేడు పట్టభద్రుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సెక్టర్ అధికారి మహ్మద్ జమీల్ ఆదివారం తెలిపారు. మండలంలో మొత్తం 1807 ఓటర్లకుగాను శాలిగౌరారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రెండు బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుదన్నారు.ఓటర్ స్లిప్‌తో పాటు ఏదైనా గుర్తింపుకార్డు తీసుకొచ్చి పట్టభద్రులు ఓటు వేయాలన్నారు.శాలిగౌరారం ఎస్.ప్రవీణ్‌కుమార్ తమ సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

**మిర్యాలగూడ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు ఎన్నికల సామగ్రితో ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో సుమారు 28ప్ పోలింగ్‌స్టేషన్‌లలో సుమారు 14 వేలు మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. ఆయా కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది నల్లగొండ ఎన్నికల సామగ్రితీసుకుని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.మిర్యాలగూడ పట్టణం, మాడ్గులపల్లి,వేములపల్లి, దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాలకు సెక్టార్ ఆఫీసర్లయిన మిర్యాలగూడ, వేములపల్లి తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్‌శర్మలు భద్రత నడుమ పోలింగ్‌కేంద్రాలకు సామగ్రిని చేర్చారు. వారికి ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐలు టి.రామకృష్ణ, సత్యనారాయణ, శ్యామ్‌లు ఏర్పాట్లు చేశారు.వారి వెంట బీఎల్‌ఓలు బి.పార్వతి, నాగమణి, అరుణ ఉన్నారు.

## 20 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అక్రమంగా ఓ ఇంట్లో నిర్వహించిన 20 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆంబోతు తండాలో తండాకు చెందిన ఆంబోతు సుమన్ ఇంట్లో 20 బస్తాల పీడీఎస్ బియ్యం సుమారు ఆరు క్వింటాలనర బియ్యం ఉండడంతో నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి అట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. ఎవరైనా ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలించినా.. నిల్వ ఉంచినా చట్టపరంగా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పిడుగుపాటుకు రెండు గడ్డివాములు దగ్ధం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉరుములు మెరుపులతో కూరిసిన వర్షంలో పిడుగుపాటుతో ఓ రైతుకు చెందిన రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమైపోయిన ఘటన ఆదివారం సాయంత్రం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రైతు పంగ ఏడుకొండలు పొలం వద్ద ఉన్న రెండు గడ్డివాముల పైన ఒక్కసారిగా పిడుగు పడి రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమైపోయాయి. దీంతో రైతుకు 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరగడంతో రైతు కన్నీరు మున్నీరు అయ్యాడు. దీంతో అధికారులు ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని రోదించాడు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

వేమలపల్లి మండలంలోని సల్కనూరు ఎక్స్ రోడ్డులో అప్పట్లో ఉన్న శ్రీ విద్యానికేతన్ హైస్కూల్లో 1997-98 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక వైష్ణవి హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఆనాటి చిలిపి చేష్టలు, అల్లరి, గురువులకు చేసిన ఆటపట్టింపులు, చదువులో పడిన పోటీ తత్వం గుర్తుచేసుకున్నారు. పదవ తరగతిలో ఒక్క దగ్గర చదివి వేరువేరు చోట ఉన్నత చదువులు చదివి వృత్తి రీత్యా వివిధ రంగాలలో స్థిరపడిన స్నేహితులు ఆత్మీయ సమ్మేళనంతో ఒకసారిగా కలవడంతో వారిలో ఆత్మీయం పులకరించింది. ఒకరికొకరు ఆత్మీయ పలకరింపు చేసుకొని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నేపథ్యం, జీవన విధానం, కష్టసుఖాలు ఒకరికొకరు పాలుపంచుకున్నారు. అందరూ కలిసిమెలిసి వేడుకల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కష్టాలు ఆపదలో ఉన్న స్నేహితులను ఒకరికొకరు అందరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆనందాల నడుమ ఆత్మీయ సంబరం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఏం ఏ కలీమ్, వీరుమల్ల శ్రీధర్, కరీం, విజయ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం | మే 27, 2024 | www.navatelangana.com

## కళాశాలలో విద్యార్థి యూనియన్లు ఏర్పాటు చేయాలి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**



రాష్ట్రంలో ఉన్న అన్ని పట్టభద్రుల కళాశాలలో యూనివర్సిటీలలో విద్యార్థి యూనియన్లు ఏర్పాటు చేయాలని విన్నపం పోరాటం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరు లీలావతి డిమాండ్ చేశారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులను ఓట్లు అడుగుతున్న రాజకీయ నాయకులు విద్యార్థులను ప్రశ్నించే గొంతుక మాదిరిగా తయారు చేయడం లేదన్నారు.ఎన్నికల అప్పుడు హామీలు ఇవ్వడం అనంతరం మరిచిపోవడం రాజకీయ నాయకులకు సర్వసాధారణ మైందన్నారు.యూనివర్సిటీలలో అరకొర సౌకర్యాలు ఉన్నాయని, అన్ని సౌకర్యాలు కల్పించాలని,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు.రాష్ట్రంలోఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు .విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని కోరారు.

## పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**నవతెలంగాణ-మోతె**

అందరం కలవడం ద్వారా గత జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డులోని శ్రీ రామ ఫంక్షన్‌హాల్ లో 1997 98 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థుల గురువులు ఎస్.నర్సిరెడ్డి యాదగిరి ప్రసంగించారు ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక

- ఎన్నికలకు సర్వం సిద్ధం
- వాహనాల్లో సామగ్రితో కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది
- పోలింగ్ కేంద్రాలు..605
- నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఓటర్లు 4,63,839,
- ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓటర్లు1,66,448
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రత
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్,ఎస్పీ రాహుల్‌హెగ్డే

**నవతెలంగాణ-సూర్యాపేట**

నేడు జరుగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు.సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి సామగ్రిని అందజేశారు.పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో నిర్వహిస్తున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.4,63,839 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.ఇందులో నల్గొండ.ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో మొత్తం ఓటర్లలో 4,63,839 మంది ఉండగా ఇందులో పురుష ఓటర్లు 2,88,189 మంది,మహిళలు 1.75,645, ఇతరులు



ఐదుగురు వున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే...నల్గొండ జిల్లాలో 80,871 మంది ఓటర్లు ఉండగా సూర్యాపేట జిల్లాలో 51,497,యాదాద్రి జిల్లాలో 34,080 ఓటర్లు ఉన్నారు.మొత్తం గా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,66,448 ఓటర్లు వున్నారు. అదేవిధంగా సిద్దిపేట లో 4679 మంది ఓటర్లు ఉండగా జనగామ లో 8503,హన్మకొండ లో 43729 మంది ఓటర్లు,వరంగల్ లో 16774,మహబూబాబాద్‌లో 34933,ములుగులో 10299, భూపాల్‌పల్లిలో 12535,భద్రాద్రిలో 40106,ఖమ్మంలో 83879 ఓటర్లు వున్నారు.దీంతో మొత్తంగా 605 పోలింగ్ కేంద్రాలలో 4,63,839 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ లేదా వీడియోగ్రఫీ ఉంటుందని అధికారులు తెలిపారు.గ్రామీణ, పట్టణలలో గల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా ఉంటారు. పోలీసు భద్రతతో పాటు పోలింగ్ ప్రక్రియకు విఘాతం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, చేయాల్సిన ఏర్పాట్లను ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డెలు సమీక్షించారు.పోలింగ్‌కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, కెమెరాలకు అనుమతి లేదని, ఎన్నికల సిబ్బంది మాత్రం వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే బ్యాలెట్ పేపర్లను వాటికి అవసరమైన బ్యాలెట్ బాక్సులను సైతం సమకూర్చుకున్నామని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణను అందించామని, పోలింగ్ కేంద్రాల్లో తగిన వసతులను కూడా కల్పించా మన్నారు.పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకుని 144 సెక్షన్ విధించడం జరిగిందని తెలిపారు. ఈ జిల్లాల పరిధిలోని మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాలో ఉపఎన్నిక సమర్థవంతంగా నిర్వహించేందుకు మెటీరియల్ సంసిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఎన్నిక కు 340 మంది సిబ్బందిని నియమించామని , 16 రూట్ల వారీగా 71 కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు నడుమ ఆదివారం వాహనాల్లో నియమించిన పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు. నాలుగు నియోజక వర్గాల్లో లోని 71 కేంద్రాల్లో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా మౌలికవసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా 19 సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచాని అన్ని చోట్లా వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిదంగా 71 కేంద్రాల్లో నిరంతరం వెబ్ కాస్టింగ్ అలాగే 19 క్రిటికల్ కేంద్రాల్లో బయట కూడా వెబ్ కాస్టింగ్ చేపట్టామని అన్నారు. సూర్యాపేట డివిజన్ లోని 31 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 17081, పురుష ఓటర్లు 9071, కోదాడ డివిజన్ లోని 22 కేంద్రాల్లో మహిళా ఓటర్లు 8120, పురుష ఓటర్లు 4065, హుజూర్‌నగర్ డివిజన్ లోని 18 కేంద్రాల్లో 8975, పురుష ఓటర్లు 4185 మొత్తం 51497 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ముందుగా ఎన్నికల విధుల్లో ఉన్న



ఉద్యోగులకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నారని తెలిపారు. 29 ప్రాంతాల్లో 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 16 మంది తహసీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించామని, అలాగే 340 మంది సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించామని తెలిపారు. పోలీసు బందోబస్తు నడుమ రూట్ల వారీగా వాహనాల్లో ఎన్నికల సామగ్రితో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగిందన్నారు.మూడు డివిజన్లలో 22 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్నచోట జెంబో పోలింగ్‌బాక్సులు, అలాగే మిగతా చోట పెద్ద పోలింగ్ బాక్సులు వినియోగిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కు సంభందించి 500 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని యస్పీ తెలిపారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామగ్రిని తరలిస్తున్నట్టు తెలిపారు. 16 రూట్స్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని పేర్కొన్నారు. 28 స్ట్రైకింగ్‌ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్‌ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని చెప్పారు.సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నదని, 5 గురు మించి గుంపులుగా చెరవద్దని పేర్కొన్నారు. పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు ఉంటాయన్నారు.కాగా అన్ని జిల్లా కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేసి సిబ్బందికి 32 రకాల పోలింగ్ సామగ్రిని అధికారులు అందజేశారు.ఈ ఎన్నికల్లో జంబో బ్యాలెట్ బాక్స్ లను వినియోగిస్తున్నారు.ఆదివారం సాయంత్రం లోగా వారికి కేటాయించిన పోలింగ్‌కేంద్రాలకు సిబ్బంది చేరుకొని రాత్రి అక్కడే బస్ చేసి సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లను నియమించుకొని, మాక్‌పోలింగ్ నిర్వహిస్తారు.ఆ తర్వాత సరిగ్గా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుంది. అనంతరం సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది.పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని బ్యాలెట్ బాక్సులను నల్గొండ జిల్లా కేంద్రంలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గోడౌన్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరుస్తారు.వచ్చే నెల జూన్ 5న కౌంటింగ్ నిర్వహిస్తారు.

## 'వెంకట్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి'

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్**

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పులిచింతల వెంకట్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు.ఆదివారం వెంకట్‌రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి తన జీవిత కాలంలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. మండల కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కార్మిక కర్షక పోరాటాలు నిర్వహించారని తెలిపారు.ఈ ప్రాంతంలో పార్టీ విచ్చిన్న సమయంలో పార్టీని కాపాడటంలో అగ్రభాగాన నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లెవెంకట్‌రెడ్డి, దుగ్గిబ్రహ్మం,వట్టెపు సైదులు, మండల కార్యదర్శి పోసన బోయినహుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, పాశంవెంకటనారాయణ, తుమ్మకొమ్మయోనా, జక్కులవెంకటేశ్వర్లు, చిన్నంవీరమల్లు, ఎలకసోమయ్య, పులిచింతల లక్ష్మీ, పాశంవీరబాబు, నర్సింగ్ లింగమ్మ, ఇందిరాలక్ష్మిపిట్టలనాగేశ్వర్‌రావు, పాశం వీరబాబు, శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు, సాంబయ్య, పిన్నపరెడ్డి వెంక రెడ్డి, ఎల్లంశెట్టి వీరస్వామి, బండిగోపి, పంగ వెంకటి, ఇందిరాల నర్సయ్య ఇందిరాల శ్రీను, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.



## శవం లభ్యం

**నవతెలంగాణ-మోతె**



శవం లభ్యమైన సంఘటన మండల పరిధిలోని రాఘవపురంఎక్స్ రోడ్డు గ్రామంలో చుట్టుగుం చెరువు దగ్గర చెట్ల బోడు సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. సూర్యాపేటరూరల్ సీఐ వై.సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. మృతదేహంకట్టంగూర్ మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన నందికొండ వెంకటేశ్(26) గుర్తించామన్నారు. గతంలో వెంకటేష్ అదే గ్రామంలో ఆయన మిత్రునికి అతనికి ఘర్షణ జరిగినట్టు తెలిపారు.ఈ ఘర్షణలో అతని మిత్రుని వెంకటేష్ హత్య చేసినట్టు తెలిపారు.హత్య అనంతరం వెంకటేశ్ రామచంద్రాపురం వదిలి అతని బంధువుల వద్ద టేకుమట్ల గ్రామంలో ఉంటున్నట్టు తెలిపారు.టేకుమట్ల గ్రామంలో ఉంటూ ప్రతిరోజు టేకుమట్ల నుండి సూర్యాపేట పట్టణానికి వచ్చి ఒక ఫైనాన్స్ సంస్థలో పని చేస్తున్నట్టు తెలిపారు పాతకక్షలు గుర్తుంచుకొని అతని రాకపోకలను గమనిస్తూ ఆ రహదారి మార్గంలో గురువారం అతన్ని అపహరించి శవాన్ని దగ్ధం చేసి పారేసిపోయారు.ఆదివారం శవాన్ని గుర్తించి సూర్యాపేట ఏరియా హాస్పిటల్ నుండి వైద్యుని రప్పించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్టు తెలిపారు.తండ్రి సైదులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మోతె ఎస్సై రాఘవేందర్‌రెడ్డి, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలునాయక్ పాల్గొన్నారు.

## శాసనమండలికి సరైన వ్యక్తి తీన్మార్ మల్లన్న

**నవతెలంగాణ-చిలుకూరు**

నేడు జరగనున్న శాసనమండలి ఎన్నికలకు సరైన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు అమ్మనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని జానకినగర్‌తండాలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గత ప్రభుత్వం అండదండలతో అక్రమాలతో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిరుద్యోగులకు పట్టభద్రులకు ఏమీ చేయలేదన్నారు.బీజేపీ నుండి బీఆర్ఎస్ లోకి వచ్చిన రాకేష్‌రెడ్డి ఏం చేస్తారని ప్రశ్నించారు. ఆనాటి నిరంకుశ ప్రభుత్వాన్ని మార్చగలిగారంటే తీన్మార్ మల్లన్న లాంటి నాయకుల స్ఫూర్తితో నిరుద్యోగ పట్టభద్రులలో మార్పు రావడం వల్లనే సాధ్యమైందన్నారు. బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ దేశంలో ప్రజలమధ్య గొడవలు సృష్టిస్తూ లబ్దిపొందుతూ మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బట్టు శ్యాంకుమార్, పరమావత్ రాజేష్,నెల్లూరి భ్రమరాచారి,బాణావతి రవి, నరేంద్రాచారి, బట్టు రాఘవేంద్రరావు పాల్గొన్నారు.



నూతనకల్‌లో..

**నూతనకల్:** నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.విద్యార్థులను సామాన్య ప్రజ లను తన ఛానల్ ద్వారా మేల్కొల్పి సమస్యల పరిష్కారాన్ని కృషిచేశారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వప్రయివేట్ సంస్థలో పనిచేసే పట్టభద్రులు అందరూ కలిసి 2వ క్రమసంఖ్యకు మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని కోరారు.



తిరుమలగిరిలో..

**తిరుమలగిరి** : నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులందరూ ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉన్నారని, పట్టభద్రుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో మల్లన్న ముందువరుసలో నిలుస్తాడని, ఓటుహక్కు కలిగిన పట్టభద్రులంతా ఆలోచించి ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతదో ఆలోచించి పట్టభద్రుల ఎన్నికల్లో సరైన నాయకుడు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను సమదృష్టితో చూస్తుందన్నారు.భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీదే పై చేయి అన్నారు.



చిలుకూరులో..

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే ఉపాధ్యాయులకు ఆనందం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**



పాఠశాలలో తాము విద్యను బోధించిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే ఆ ఉపాధ్యా యులకు ఆనందం కలుగుతుందని చైతన్య పాఠశాల వ్యవస్థాపకులు మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్‌లో చైతన్య పాఠశాలలో 2002 -2003 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహి ంచారు.కార్యక్రమానికి ముఖఅతిథిగా హాజరైన దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఆ రోజుల్లో పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడం వలన విద్యను అభ్యసించిన విద్యార్థుల్లో 99 శాతం మంది ఏదో ఒక రంగంలో స్థిరపడ్డా రన్నారు.విద్యార్థి జీవితంలో హైస్కూల్ విద్యాభ్యాసం అనేది చాలా కీలకమైన దశ అన్నారు. విద్యార్థి భవిష్యత్‌కు నాంది వేసే దశ అది అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు సారెడ్డి ప్రతాపరెడ్డి,దాచేపల్లి దయాకర్‌రెడ్డి, అమీరుద్దీన్,జనార్దన్ రెడ్డి ,రామ లింగాచారి, వెంకన్న మాట్లాడుతూ 21 ఏండ్ల కింద పాఠశాల లో విద్యను అభ్యసించిన విద్యార్థులంతా తిరిగి ఒకే వేదిక పైకి రావడం ,వారి యోగక్షేమాలు తెలియజేయడం, పాఠశాల విద్యను అభ్యసిస్తున్న సమయంలో జరిగిన సంఘటనలు తిరిగి నెమరు వేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు.వివిధ రంగాలలో విద్యార్థులు స్థిరపడినప్పటికీ ఎప్పటికీ నైతికత, క్రమశిక్షణ, పరోపకారం, సమాజసేవ వంటి మంచి లక్షణాలతో ముందుకెళ్లాలన్నారు. తాము నివసించిన ఊరును, కన్న తల్లిదండ్రులను, విద్యను బోధించిన ఉపాధ్యాయులను జీవితంలో ఎప్పటికీ మరువ రాదన్నారు.విద్యార్థులందరూ వివిధ రంగాలలో స్థిరపడడం తమకు ఎతో ఆనందాన్ని కలిగించిందన్నారు.ఇటువంటి కార్యక్రమాలు తరచు నిర్వహించినప్పుడే యోగక్షేమాలనేవి బయటికి వస్తాయన్నారు. ఒకరికొకరు సహకరించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో బాల శ్రీనివాస్, సోమయ్య, నల్లమాద శ్రీనివాస్,శ్రీనివాసచారి, పిల్లలమర్రి శ్రీనివాస్, మాధవి, రాజేశ్వరి, పద్మావతి, ప్రమీల, పూర్వ విద్యార్థిని విద్యార్థులు దుగ్గి విజయ్, గుర్రం గోపి ,నలబోలుస్పందన, లక్ష్మీ ప్రియా, మల్లికార్జున్, కుమారి, బిల్లా ఉదయ్, చింతకాయల అశోక్, హిమబిందు, దేవరం నవీన, బత్తిన రాజేష్ ,హైమావతి, ఉదయశ్రీ, దామెర్ల ప్రశాంతి,చెట్టిమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులు మూశారు.. పక్కన షాపులు తెరిచారు...

- అసలు ఎన్నికల కోడ్ అమలులో ఉందా..లేదా?

**నవతెలంగాణ-కోదాడరూరల్**

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికలకోడ్ ఉండడంతో పట్టణంలోని అన్ని మద్యం దుకాణాలను అధికారులు సీజ్ చేశారు.కానీ మద్యం దుకాణం పక్కన ఉన్న తినుబండారాలు అమ్మే దుకాణాలలో మాత్రం తెరిచి ఉంచి మద్యం జోరుగా అమ్ముతున్నారు. పట్టణంలోని హుజూర్ నగర్‌రోడ్డులో బైపాస్ సమీపంలో ఉన్న మద్యం దుకాణం వద్ద ఈ తంతు సాగుతుంది. ఐబీ క్వార్టర్ ధర రూ.180 అమ్మాల్సి ఉన్నా రూ.220, అదేవిధంగా బీర్లు కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అదేవిధంగా ఎన్నికలకోడ్ అమలులో ఉండడం వలన పట్టణంలో బెల్ట్ దుకాణాలలో మద్యంజోరుగా అమ్ముతున్నారు.అసలు ఎన్నికలకోడ్ అమల్లో ఉందా లేదా? అని పట్టణప్రజలు చర్చించుకుంటున్నారు.అధికారులు స్పందించి ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మద్యంఅమ్మకాలను నియంత్రించాలని పట్టణప్రజలు కోరుతున్నారు.



## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

**నవతెలంగాణ-నూతనకల్**

నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులను, సామాన్య ప్రజలను తన ఛానల్ ద్వారా మేల్కొల్పి సమస్యల పరిష్కారాన్ని కృషిచేశారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వప్రయివేట్ సంస్థలో పనిచేసే పట్టబద్రులు అందరూ కలిసి 2వ క్రమసంఖ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**నేరేడుచర్ల :** 2024-25 విద్యా సంవత్సరానికిగాను జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## నూతన పట్టువస్త్రాలంకణలో పటేల్ రమేశ్‌రెడ్డి,మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

మండలకేంద్రంలోని సత్యగార్డెన్‌లో జరిగిన చీదేళ్ల ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి మనుమరాళ్ల సరయు, భవితల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి ,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్లజగదీశ్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జూలకంటి రాజశేఖర్‌రెడ్డి, మమత, జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు యాట ఉపేందర్, కుందూరు వెంకట్‌రెడ్డి, మద్ది అంజిబాబు,కుటుంబ సభ్యులు జూలకంటి రాజశేఖర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి యలమంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**నవతెలంగాణ-తిరుమలగిరి**



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని తొండ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన ఎస్‌కె.అమీర్ (17) తండ్రి అహ్మద్ తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామం నుండి తిరుమల గిరికి ఆటోలో వస్తుండగా కట్టెలలోడుతో వెళ్తున్న టీఎస్19టి1331 నెంబర్ గల లారీ ఢీకొట్టింది. దీంతో అమీర్ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.అమీర్ మృతితో తిరుమలగిరిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బుచ్చమ్మ మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-నాగారం**

మండలపరిధిలోని పసునూర్ గ్రామనికి చెందిన నరాల బుచ్చమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు ఆదివారం గ్రామానికి విచ్చేసి బుచ్చమ్మ భౌతికాయానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్నిస్తూ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న బుచ్చమ్మ ను కుటుంబ సభ్యులు కోల్పోవడం బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏగూరి మంజుల, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తొడుసు లింగయ్య, మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి మామిడి సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరు వెంకటయ్య,మల్లేపాకరవి, పత్తేపురం శోభన్‌బాబు,నరాల నాగయ్య,బుచ్చిరాములు, మధు, నరాల వీరయ్య,సుధాకర్, లక్ష్మాపురం గ్రామ నాయకులు మల్లేపాక వెంకటయ్య, మల్లెపాక యాకయ్య, సైదులు, వెంకన్న, శ్రీను, ముత్తయ్య, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**నవతెలంగాణ-చిలుకూరు**

నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ ధ్రువకుమార్ తెలిపారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నాలుగుపోలింగ్‌బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు.మండలవ్యాప్తంగా 17 గ్రామాలలో ఉన్న పట్టభద్రులు వచ్చి ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎటువంటి సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఓటర్లు తమ ఓటుహక్కును యథేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు.

**తుంగతుర్తి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహసీల్దార్ రమణారెడ్డి తెలిపారు.మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్లకు భిన్నంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ఉంటుందని తెలిపారు.పోలింగ్ సిబ్బంది ఇచ్చిన పెన్నుతో మాత్రమే ఓటర్ తమ ఓటును రాయాలని చెప్పారు.ప్రాధాన్య క్రమం తప్పకుండా, రిపీట్ కాకుండా నెంబర్లు వేసి ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు.నెంబర్ కాకుండా ఇతర ఏ విధంగా రాసిన ఓటు చెల్లదని చెప్పారు. విధుల్లో ఉండే అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలలో మొత్తం 1519 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఏడుకొండలు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి, పీఓలు,ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.




తుంగతుర్తిలో...

**పెన్‌పహాడ్:**ఉమ్మడి ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ నేడు జరగనుంది. కాగా మండల వ్యాప్తంగా ఉన్న పట్టభద్రుల కొరకు మండల కేంద్రంలో రెండు పోలింగ్‌కేంద్రాలు 446, 447 లను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ పెరిక రవీందర్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు.పరిశీలించిన వారిలో ఆర్ఐలు సుందరి మట్టయ్య, దైద స్వప్న, ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల:**నేడు జరిగేఎమ్మెల్సీ ఓటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల ఎన్నికల అధికారి సురిగి సైదులుగౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు 488,489,490 బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2290 మంది గ్రాడ్యుయేట్స్ తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.వీరిలో పురుషులు 1491 మంది ఉండగా మహిళలు 799 మంది ఉన్నారన్నారు.12 మంది పోలింగ్ సిబ్బందితో పాటు ఆరుగురు పోలీసులు ఎన్నికల విధులు నిర్వహించనున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
3
సోమవారం | మే 27, 2024 | www.navatelangana.com

## గొంగిడిసునీతకు ఘనసన్మానం



**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ఆదివారం ఆలేరు మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ మొరిగాడి మాదవి వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుల తుంగ బాలుతో కలిసి, గొంగిడి సునీత మహేందర్రెడ్డి పెళ్లి రోజు పురస్కరించుకొని శలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ బేతి రాములు, 10వ వార్డు కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, 11వ వార్డు కౌన్సిలర్ జుకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కాండ్రాజు ఎల్లమ్మ మరణించగా.. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆదివారం దశదినకర్మ సందర్భంగా యాబై కేజీల బియ్యాన్ని కుటుంబానికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి గాజుల దశరథ, అచ్చిని బిక్షపతి, కాండ్రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాలీచాలని కూలితో కుటుంబపోషణ ఎట్లా ?

- ఉపాధి హామీ రోజు కూలి రూ.300లు చెల్లించాలి
- ఏడాదికి 200 రోజులు పని పెంచాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ



**నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి రూ.130 నుండి 150 రూపాయలు వస్తే ఎట్లా తమ కుటుంబాలను పోషించుకుంటారని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని చిమిర్యాల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి కూలీల సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొలతలతో సంబంధం లేకుండా ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన చట్ట ప్రకారము రూ.300 రూపాయలు చెల్లించాలన్నారు. సంవత్సరానికి 200 రోజులకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని, నిర్వీర్యం చేయాలనే కుట్ర చేస్తూ ఏటేటా కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ, పనిలో కఠిన నిబంధనలు పెట్టి పేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుందని విమర్శించారు. గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు వ్యవసాయ పనుల తర్వాత జీవనోపాధి కోసం ఆర్థిక వెసులుబాటు కోసం కుటుంబ పోషణ కోసం ఉపయోగపడుతున్న ఉపాధి పథకాన్ని రద్దుచేసి పేదలను మళ్లీ వలస బాటలు పట్టించాలనే కుట్రలను కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఇప్పటికే బెంగాల్, ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకం రద్దు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 333 జీవో తెచ్చి ఉదయం సాయంత్రం ఫోటో అప్లోడ్ చేయాలని, కూలీల జాబు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఫోన్ నెంబర్లను ఆన్లైన్లో లింక్ చేయాలని కొత్త నిబంధనలు పెట్టి ఉపాధి కార్మికులకు ఉపాధి లేకుండ చేస్తుందన్నారు. కొలతలు లేకుండా ఉపాధి కల్పించడానికి తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కొలతలు పెట్టి, కొత్త నిబంధనలు తెచ్చి కూలీ గిట్టకుండా చేస్తున్నారని అనేక గ్రామాల్లో 100 రూపాయల నుండి 150 రూపాయలకు మించి కూలీ ఇవ్వటం లేదని దీనితో కూలీలు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.300లు ఏ గ్రామంలో ఇవ్వటం లేదన్నారు.పెరిగిన నిత్యవసర ధరలతో పోలిస్తే రోజుకూలీ కనీసం రూ.800లకు పెంచాలన్నారు. చేసిన పనికి వారం లోపల డబ్బులు ఇవ్వాలన్నారు. రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్లను పునరుద్ధరించాలన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంటు, మంచినీళ్లు, మెడికల్ కిట్టు, ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. పని ప్రదేశంలో వడదెబ్బకు గానీ,ఇతర ప్రమాదాలతో చనిపోతే రూ.25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాస్ చారి,రైతు సంఘం జిల్లా నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, వ్య.క సంఘం మండల ఉపాధ్యక్షులు దవుల జంగయ్య,ఉపాధి హామీ కార్మికులు గడ్డం శిరీష,దవుల రేణుక, ధవళ సరిత,ధవళ శాంతమ్మ, పెంటమ్మ, లింగమ్మ, యాదమ్మ, వసంత, అబ్బమ్మ రమణ, కల్పన, లచ్చమ్మ, ఎల్లమ్మ, సుజాత, నీలమ్మ, శ్రీలత, సంతోష, యాదమ్మ, సుమలత, సరోజ పాల్గొన్నారు.




## జూన్ 15 నుంచి సీపీఐ(ఎం) శిక్షణా తరగతులు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**నవతెలంగాణ-భువనగిరి అర్బన్**

జూన్ 15, 16 తేదీలలో రెండు రోజులపాటు భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్లో రాజకీయ శిక్షణా తరగతుల ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న సీపీఐ(ఎం) నాయకత్వానికి పార్టీ సభ్యులకు రాజకీయంగా చైతన్యం కలిగించడం కోసం జూన్ 15, 16 తేదీలలో భువనగిరి పట్టణ కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా ప్రయోజనకర పథకాలను ప్రజలకు నేరుగా చేరేలా బాధ్యత తీసుకోవాలని, ఎన్నికల సందర్భంగా ఇప్పటివరకు కాలయాపన జరిగిన, ప్రస్తుతం ప్రజా సమస్యలను నియోజకవర్గాల వారీగా అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని వారు అన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) నాయకత్వానికి, పార్టీ సభ్యులకు రాజకీయ చైతన్యం కలిగించి, గ్రామీణ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర కార్యక్రమాలను రూపొందించి ప్రజా పోరాటాలను నిర్వహించడం కోసం భవిష్యత్ ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడం కోసం ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని వారు అన్నారు. అదేవిధంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించే సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, విద్యావంతులు, వ్యాపారస్తులు సహకరించి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం శిక్షణ తరగతుల ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గద్దె నరసింహ, అధ్యక్షులు బట్టుపల్లి అనురాధ, ప్రధాన కార్యదర్శి మాయ కృష్ణ, చీఫ్ ప్యాటరన్స్ గా సంగు నరేందర్, సంగు రమాదేవి, ఉదయగిరి మధుమోహన్,పోకల దయానంద్, జిట్టా ధనాపరెడ్డి, ఉపాధ్యక్షులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, ఓవల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దాసరి మంజుల, కార్యదర్శులుగా బండి రవి, పర్వతి బాలకృష్ణ, దండు గిరి, కల్లూరి నాగమణి, కొండెం నాగభూషణం, ప్రచార కార్యదర్శులు కొలుపుల వివేక్, వనం రాజు, చింతల శివ, ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ,గడ్డం వెంకటేష్,నాయకులు లావద్య రాజు,బోడ భాగ్య, లలిత, మాయ రాణి,గీస అంజయ్య, నరాల నరసింహ, గంగయ్య పాల్గొన్నారు.



## చెట్టు విరిగి ఇద్దరు వ్యక్తులు మృతి

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

గాలి దుమారంతో కూడిన వర్షాల కారణంగా రోడ్డుపక్కన చెట్లు విరిగిపడి మండలానికి చెందిన ఇద్దరు మృతి చెందారు. మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని ఈదురు గాలులతో కూడిన వర్షానికి తిమ్మాయిపల్లి గ్రామ సమీపంలోని కీసర నుండి షామీర్ పేట వైపు వెళ్లే రోడ్డు పక్కన చెట్లు విరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులపై పడటంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే వెంటనే అతన్ని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతులు యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలానికి చెందిన నాగిరెడ్డి రామ్రెడ్డి(48), ధనుంజయ (45)లుగా గుర్తించారు. మృతుడు ధనుంజయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు కాగా గత కొంతకాలంగా బొమ్మలరామారం మండలం ధర్మారెడ్డి గూడెంలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. మృతులు శామీర్పేటలోని ఓ న్యాయవాదిని కలిసేందుకు వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. గాలి దుమారం, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమయంలో బయట ఎవరూ తిరగవద్దని అధికారులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి సాయం

**నవతెలంగాణ-రాజాపేట**



మండల కేంద్రంలో వనం వెంకట్ నర్సు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబానికి రేగు సిద్ధులు యాబై కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దోమల బాల పోచయ్య, సిరిపంగ మహేష్, గజ్జల రాజు,వనం నందు, జి. నర్సింలు, పెంట సత్యం, రచ్చ కేశవులు, భాస్కర్, ఆనందం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రేగు సిద్ధులను అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.



## ప్రభుత్వం ఫిల్టర్ వాటర్ సరఫరా చేయాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు పురపాలక సంఘంలో ప్రభుత్వ ఫిల్టర్ వాటర్ ప్లాంట్ల ద్వారా ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు పట్టణంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు, పెన్షన్లు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. అర్హులైన పేదలు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు పట్టణంలో ప్రభుత్వం ఫిల్టర్ ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజలను ఆదుకోవాలని గతంలో నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన సురవరం సుధాకర్ రెడ్డి తీసుకొచ్చిన ప్లాంటు మూత వేయడం జరిగిందని చెప్పారు. మళ్లీ రివ్యూ ఓపెన్ చేయాలని, ప్రజలకు వాటర్ అందుబాటులో ఉంచాలని, మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు ఆంజనేయులు, తుమ్మ నాగమణి, ఎండి జాంగిరిబి, హాలేటి పూలమ్మ, బాలమ్మని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు

- ఏర్పాట్లు పూర్తి.. బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు

**34,080 మంది పట్టభద్రులు**

**నవతెలంగాణ-భువనగిరి**



పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. 34,080 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక పెట్రోలింగ్ బృందాన్ని ఏర్పాటు చేశారు.

**ఓటు వేసే సందర్భంలో చేయాల్సినవి..**

ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ను మాత్రమే ఉపయోగించాలి. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాలి. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1వ అంకెను, ఒక అభ్యర్థికి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుంది. ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలి. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, మార్క్ చేయాలి.

**ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలు..**

బ్యాలెట్ పేపర్పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదు. బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదు. ఓటరు బ్యాలెట్ పేపర్పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలి. ఓటరు బ్యాలెట్ పేపర్పై పదాల రూపంలో వన్, టూ, త్రీ అని ప్రాధాన్యత రాయకూడదు. అలాగే బ్యాలెట్ పేపర్పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు. ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1, 2 సంఖ్యలు వేయకూడదు. బ్యాలెట్ పేపర్పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలి. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నంబర్ మార్కు చేయకూడదు.

**34,080 మంది పట్టభద్రులు..**

మండలం రాయగిరి విద్యా జ్యోతి హైస్కూల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పట్టభద్రుల ఉపఎన్నిక పోలింగ్ జరుగుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 22, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 15 కలిపి మొత్తం 37 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించబడుతుందని, భువనగిరి డివిజన్ సంబంధించి 7784 మంది స్త్రీలు, 12,421 మంది పురుషులు, చౌటుప్పల్ డివిజన్ సంబంధించి 5458 మంది స్త్రీలు, 8417 మంది పురుషులు కలిసి మొత్తం 34,080 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారు.

**స్పెషల్ క్యాజువల్ లీవ్..**

ప్రభుత్వ ఉద్యోగులు ఈనెల 27న శాసనమండలి ఉపఎన్నికకు నిర్వహించే పోలింగ్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల వరకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించారు. ప్రయివేటు ఇతర సంస్థల్లో పనిచేస్తున్న వారు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆ సంస్థ యాజమాన్యాలు అనుమతి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.

# ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి



**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని పల్లివాడ గ్రామంలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాయకులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్య తెలుసుకుని అనంతరం వారు మాట్లాడుతూ దాన్యం రాసులు పోసి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా నలబై శాతం దాన్యం కొనుగోలు పూర్తి కాలేదన్నారు. అధికారుల మాటలకు క్షేత్ర స్థాయి చేతులకు పొంతన లేదని అన్నారు. లారీల కొరతతో మూడు రోజులకో లారి లోడ్ చేయడంతో రైతులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఎర్పడిందన్నారు. రిట్కుతులు ఇదేంటని పిఎసిఎస్ అధికారులను ప్రశ్నిస్తే రైతులకు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బ్యాగుకు రెండువందల గ్రాములు ఎక్కువ జోకుతూ నింపిన బస్తాలను నిల్వ చేయడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. కొనుగోలును పరిశీలించిన సిపియం నాయకులు డిఎస్ఓ కు ఫోన్ లో సమాచారం ఇవ్వగా సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. పల్లివాడ గ్రామ రైతాంగం పట్ల పక్షపాత ధోరని వాడనాడి వెంటనే దాన్యం కొనుగోలు పూర్తి చెయకుంటే సిపియం ఆధ్వర్యంలో రైతులతో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్ సిపియం మండల నాయకులు కల్లూరి నగేష్, సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ, శాఖ కార్యదర్శి పావిరాల మత్స్యగిరి,జనపాల లక్ష్మణ్,బైకాని నర్సింహ్మ,దండిగ నర్సింహ్మ,జనపాల రమేష్,గట్టు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లి లలితక్క అమరత్వాన్ని పాలకులు గుర్తించాలి

- బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

**నవతెలంగాణ-రాజపేట**



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటను ఆయుధంగా మలుచుకొని సీమాంధ్ర పాలకులు సాగించిన దాష్టికాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ గానం చేసిన తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 25వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల పక్షాన గొంతెత్తి నినదించిన వీర వనిత బెల్లి లలిత త్యాగం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. ఆమె త్యాగాన్ని పాలక పక్షాలు విస్మరిస్తే సహించేది లేదన్నారు. తెలంగాణ సమాజం ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు గవ్వల సిద్దేశ్వర్, రావుల బాలరాజు, జూకంటి బాలస్వామి, బొడ్డు భాస్కర్, వస్పరి సుధాకర్ వెంకటయ్య, వెంకటేష్, సామల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

మండలంలోని పంతంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మండల పరిధిలోని ధర్మోజీగూడెం శివారు జయశ్రీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 25 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు సత్తయ్య, అంజయ్య, దైవాదీనం, సంజీవరెడ్డి, పాపయ్య, సత్యనారాయణ ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమెంటోలు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాగ చంద్రశేఖర రెడ్డి,వెంకట్ రెడ్డి, మల్లేష్,వేణు కుమార్, సుధాకర్లింగస్వామి,ముత్యాలు, జెనంద, మహేందర్, సురేష్, గోవర్ధన్, మహేశ్వర్, హిమబిందు, హేశ్వరి, శ్రావణి, జ్యోతి, మంజుల, శోభరాణి, సంధ్యారాణి, పారిజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నకు సీపీఐ సంపూర్ణ మద్దతు

**నవతెలంగాణ-రామన్నపేట**

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని దేశవ్యాప్త ఇండియా కూటమిలో భాగంగా సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే వారికి పట్టం కట్టాలన్నారు. పట్టభద్రులు, మేధావులు, యువతి, యువకులు, విద్యావంతులు మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, గత బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి మోసం తప్ప వరగ పెట్టింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించాలని ఆయన కోరారు. మేధావులు, విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమైన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు పుట్కూరి భగవంత, బాలగోని మల్లయ్య. పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, వీరమల్ల ముత్తయ్య, రచ్చ యాదగిరి, కూనూరు లక్ష్మణ్, ఏనూతుల రమేష్, జగన్నాథం, ఉట్కూరి కృష్ణ, కళ్లెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు

- **ఓటుహక్కు వినియోగించుకోనున్న 12185 పట్టభద్రులు**

**నవతెలంగాణ-కోదాడరూరల్**

నేడు జరగనున్న నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆర్డీఓ సూర్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలకు కలిపి 12185 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. అనంతగిరి మండలంలో 1310 ఓటర్లకు 2 పోలింగ్ కేంద్రాలు, చిలుకూరు మండలంలో 2207 ఓటర్లకు 4 పోలింగ్ కేంద్రాలు, కోదాడ మండలంలో 5327 ఓటర్లకు 12 పోలింగ్‌కేంద్రాలు, మునగాల మండలంలో 2028 ఓటర్లకు 2 పోలింగ్‌కేంద్రాలు, నడిగూడెం మండలంలో 1313 ఓటర్లకు 2 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశారు.అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.పోలింగ్ కేంద్రాలలో వసతులను ఆర్డీఓ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## ముగిసిన శ్రీలక్ష్మీనరసింహుని కల్యాణమహోత్సవాలు

**నవతెలంగాణ-మఠంపల్లి**

వారంరోజులుగా కొనసాగుతున్న శ్రీలక్ష్మీనరసింహుని తిరుకల్యాణమహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి.చివరి రోజు పుష్ప యాగము,ద్వాదశ సేవలు, డోలోత్సవం, పవళింపుసేవ, భక్త సంగీత విభావరి, ఆశీర్వచనం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలో వేలాదిమంది భక్తులు పాల్గొని విజయవంతం చేసినందుకు ఆలయ అనువంశికధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయకుమార్, కార్యనిర్వహణాధికారి సిరికొండనవీన్ కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమాలలో వేద పండితులు బొర్రా వాసుదేవాచార్యులు,దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, తూమాటి శ్రీనివాసాచార్యులు,బ్రహ్మాచార్యులు,రామాచార్యులు,పద్మనాభచార్యులు,లక్ష్మీనరసింహమూర్తి, బద్రీ నాథ్‌చార్యులు, పనిభూషణ మంగాచార్యులు పాల్గొన్నారు.

# ఉపఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

- **ఎస్పీ చందనాదీప్తి**

**నవతెలంగాణ-నల్లగొండటౌన్**



సోమవారం నిర్వహించనున్న పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లావ్యాప్తంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల భద్రతా చర్యలను పూర్తి చేశామని ఎస్పీ చందనాదీప్తి ఆదివారం తెలిపారు.ఎమ్మెల్సీ ఉపఎన్నికలు జిల్లావ్యాప్తంగా సజావుగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్పీ పర్య వేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ,ఐదుగురు డీఎస్పీలు, 22 మందిసీఐలు, 64 మంది ఎస్సైలతో కలిపి మొత్తం 1100 మంది సిబ్బందితో 5 కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 97 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్‌లో పట్టభద్రుల నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్‌ను కచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం, ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు.పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టేచర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియకు ప్రతిఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

**నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్**



శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సర్వం సిద్ధమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.ఆదివారం కలెక్టరేట్ లో పట్టభద్రుల ఉపఎన్నిక డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్లు సి. హెచ్.ప్రియాంక, బీఎస్.లత, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని, అలాగే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో 16 సెక్టార్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన 71 టేబుల్స్ ద్వారా పోలింగ్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఎన్నికలసిబ్బందికి అందిస్తామన్నారు. పోలీసు బందోబస్తు నడుమ రూట్ల వారీగా వాహనాల్లో ఎన్నికల సామగ్రితో సిబ్బంది పోలింగ్‌కేంద్రాలకు పంపించామ న్నారు.మూడు డివిజన్లలో 22 పోలింగ్‌కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్నచోట జంబో పోలింగ్‌బాక్సులు, అలాగే మిగతా చోట పెద్ద పోలింగ్‌బాక్సులు వినియోగిస్తున్నామని తెలిపారు.అంతకు ముందు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, పీఓ,ఏపీఓలకు ఎన్నికల విధివిధానాలపై పలు సూచనలు, సలహాలు అందచేసి ఎన్నికలు పారదర్శకంగా జరగాలని, సిబ్బంది అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ అప్పారావు, ఆర్డీఓ వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్,ఎల్‌డీఎం బాపూజీ, తహసీల్దార్లు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏఓ సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన 1995 -96 10వ తరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థులు ఆదివారం ఆందోల్ మైసమ్మ వద్ద గల ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.నాడు చదువు చెప్పిన గురువులను సన్మానించుకున్నారు.ఆరోగ్యపరంగా ఇబ్బందుల్లో ఉన్న తోటి మిత్రులకు సహాయం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చెరుపల్లి శ్రీనివాస్, భీష్మాచారి,మిర్యాల ప్రభాకర్, చెన్నోజు శ్రీనివాస్, ధనలక్ష్మి, సుజాత,సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన పోలీసు బందోబస్తు

- **ఎస్పీ రాహుల్‌హెగ్డే**

**నవతెలంగాణ-సూర్యాపేట**



నేడు జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎన్నికల సామగ్రి పంపిణీకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో పోలీసు సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక, విధులు నిర్వహణలో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా నిర్దేశం చేసి సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలసామగ్రిని తరలించడం, వాటికి రక్షణ కల్పించడం ప్రాథమిక విధి అని పేర్కొన్నారు.మార్గంలో అన్ని స్థితిగతులు పరిశీలించాలని ఇబ్బందులు వస్తే అధికారులకు, స్ట్రైకింగ్‌ఫోర్స్ అధికారులకు సమాచారంఇవ్వాలన్నారు. పోలింగ్ బూత్‌ను, మొబైల్ రూట్ వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్లవద్దన్నారు.ఓటర్లను క్యూ లైనులో ఉంచాలని పేర్కొన్నారు.పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్ళవద్దని సూచించారు.ఇతరులను పోలింగ్‌బూత్‌లోకి అనుమతించొద్దన్నారు.మర్యాదగా మాట్లాడాలన్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత**

జిల్లాలోని 71 పోలింగ్‌కేంద్రాల్లో ఎన్నికల పోలింగ్ జరుగుతుందని పోలింగ్‌కు సంబంధించి 500 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.ఆయుధ పహారాలో పోలింగ్ సామగ్రిని తరలించడం జరుగుతుందన్నారు. 6 రూట్‌లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని పేర్కొన్నారు.28 స్ట్రైకింగ్‌ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్‌ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. సీసీకెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఓటరు గుర్తింపుకార్డు వెంట తెచ్చుకోవాలని, క్యూలైనులో నిల్చొని ఓటువేయాలన్నారు.ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, ప్రచారం చేయవద్దని సూచించారు.సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్‌లోకి అనుమతి లేదనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నదని, ఐదుగురికి మించి గుంపులుగా చేరొద్దన్నారు.పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటువేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి,స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ పాండరి, సీఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఉమ్మడి నల్లగొండ ,వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నిక పురస్కరించుకొని ఎన్నికల అధికారులు పోలింగ్కు సర్వం సిద్ధం చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్న పోలింగ్లో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల మధ్య ప్రధానంగా పోటీ కనబడుతోంది. బ్యాలెట్ పేపర్లు అభ్యర్థి పేరు, ఫోటో, బ్యాలెట్ సంఖ్య మాత్రమే ఉంటాయి.

**మూడు ఉమ్మడి జిల్లాలు.. ఐదు లోక్‌సభ నియోజకవర్గాలు.**

35 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్న శాసనమండలి స్థానానికి 4,63,839 మంది పట్టభద్రులైన ఓటర్లకు 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మూడు ప్రధాన పార్టీలకూ ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ తరఫున ఏనుగుల రాకేష్‌రెడ్డి బరిలోకి దిగారు. 2007 నుంచి నాలుగు పర్యాయాలు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఏకపక్షంగా గెలవగా, ఐదోసారి కూడా మళ్లీ పాగా వేయాలని ఆ పార్టీ భావిస్తోంది. అయితే గులాబీ కోటకు ఎలాగైనా చెక్ పెట్టి తమ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్, బీజేపీ వ్యూహ, ప్రతివ్యూహాలతో హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఇక పోలింగ్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరికి ఏ ప్రాధాన్య ఓటు వేస్తారోనన్నది ఉత్కంఠగా మారింది.

**ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి..**

బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. 605 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసి, 807 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ఐదుగురు పోలీసు సిబ్బంది చొప్పున మొత్తం 3,025మందితో భద్రత ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రిని పోలింగ్ స్టేషన్లకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన తెలిపారు.

**కాంగ్రెసకు సవాల్‌గా ఎమ్మెల్సీ ఎన్నిక**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా.. శాసనమండలిలో మెజారిటీ లేకపోవడంతో ప్రతి ఎమ్మెల్సీ ఎన్నిక ఆ పార్టీకి సవాల్‌గా మారింది. దీంతో ఈ ఎన్నికలో కచ్చితంగా గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. గత ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రాములునాయక్ నామమాత్రపు పోటీయే ఇచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన తీన్మార్ మల్లన్న ద్వితీయ స్థానంలో నిలవడంతో ఈసారి కాంగ్రెస్ తన అభ్యర్థిగా మల్లన్ననే బరిలోకి దించింది. గత ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన ప్రొఫెసర్ కోదండరామ్ నేతృత్వంలోని టీజేఎసతో పాటు సీపీఐ, సీపీఎం కూడా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. మరోవైపు మల్లన్న సొంతంగా టీమ్‌ను ఏర్పాటు చేసుకుని గత కొంతకాలంగా మూడు ఉమ్మడి జిల్లాల్లో తన సొంత ఓటుబ్యాంకును పెంచుకుంటూ వస్తున్నారు.

**గత ఎన్నికల్లో ఇలా..**

2021లో జరిగిన ఎన్నికలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి (బీఆర్ఎస్), తీన్మార్ మల్లన్న (స్వతంత్ర), ప్రొఫెసర్ కోదండరామ్ (టీజేఎస్) నడుమ హోరాహోరీ పోరు జరిగింది. మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా ఓటు రాకపోవడంతో ద్వితీయ, తృతీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు కూడా కొనసాగి.. చివరకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. ఆయనకు పోటీగా తీన్మార్ మల్లన్న నిలిచారు.

**మరో అవకాశం కోసం బీఆర్ఎస్ ఎత్తులు.**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక బీఆర్ఎసకూ సవాల్‌గా మారింది. వరుసగా నాలుగు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీయే విజయం సాధించింది. 2021లో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైనందున ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చింది. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతోపాటు కీలక నేతలు పార్టీని వీడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలుపు ప్రతిష్టాత్మకంగా మారింది. బీజేపీ నుంచి బీఆర్ఎసలో చేరిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని తమ అభ్యర్థిగా నిలిపింది. బీఆర్ఎస్ ఓటుబ్యాంకుతో పాటు రాకేశ్‌రెడ్డికి ఉన్న పూర్వ పరిచయాలతో బీజేపీ ఓటు కూడా తమ వైపు మొగ్గు చూపుతుందనే అంచనాలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసకు ఆశించిన స్థాయిలో సీట్లు రావనే ప్రచారం ఉండటంతో ఎమ్మెల్సీ సీటునైనా కాపాడుకోవాలనే లక్ష్యంతో ఆ పార్టీ ఉంది. దీంతో ఆ పార్టీ కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా ప్రచారం చేశారు.

**గెలుపుపై బీజేపీ ఆశలు.**

తెలంగాణలో పాగా వేయాలని ప్రయత్నిస్తున్న బీజేపీ అధిష్ఠానం.. ప్రతి ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయం కోసం పని చేయాలని ఆదేశించింది. కమలనాథులు అగ్రనేతలను ప్రచారంలోకి దింపుతున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, పాయల శంకర్, ఎంపీలు బండి సంజయ్, కె.లక్ష్మణ్‌తోపాటు ఈటల రాజేందర్, డీకే అరుణ తదితర నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 13.9 శాతం ఓట్లను పొందిన బీజేపీ.. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 35శాతం ఓట్లతోపాటు డబుల్ డిజిట్ స్థానాలను గెలుస్తామనే ధీమాతో ఉంది. ముఖ్యంగా యువత తమకు మద్దతుగా నిలిచిందన్న అంచనాలో ఉంది. ఈ అంశం గ్రాడ్యుయేట్ల ఎన్నికలోనూ తమకు కలిసి వస్తుందని భావిస్తోంది. కాగా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లగొండకు చెందిన పాలకూరి అశోక్‌కుమార్ సైతం ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా ప్రచారం సాగించడంతో బలమైన పోటీ దారుగా నిలిచారు.



## అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించడం ప్రభుత్వం బాధ్యత

**నవతెలంగాణ-చండూరు**

అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించడం ప్రభుత్వం బాధ్యత డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు.ఆదివారం ఆ సంఘం చండూరు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.నాణ్యమైన విద్య, అందరికీ వైద్యం అందించడం ప్రభుత్వాల బాధ్యత అని, కానీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. విద్య,వైద్యరంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు.వైద్యులను ఖాళీగా ఉన్న సిబ్బందిని భర్తీ చేయాలన్నారు.గ్రామ మండల నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన సదుపాయాలు లేక ఉస్మానియా నిమ్స్ హాస్పటల్ ఎక్కువ మంది వెళ్తున్నారు, స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో అన్ని రకాల పరీక్షలకు సంబంధించి ల్యాబ్‌లు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.రానున్న రోజుల్లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వైద్య,విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ఆందోళన నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో కట్టెల లింగస్వామి, తరుణ్, అనిల్, ధనంజయ్, నరేందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి**

**నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం**

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు. నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్మానం మల్లన్నకు పట్టభద్రుల ఓటు కలిగిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఉద్యోగులు, పార్టీ అభిమానులు తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో అవకాశవాదం రాజకీయాలు ఒకవైపు మతోన్మాదుల రాజకీయాలు ఒకవైపు తీన్మార్ మల్లన్న ఒకవైపు బరిలో ఉన్నారన్నారు. ప్రశ్నించే గొంతుకగా ఉన్న తీన్మార్ మల్లన్నకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాస చారి, మండల కమిటీ సభ్యులు జనిగల నరసింహ, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, సురవి కృష్ణ, రాచకొండ కృష్ణ, ఉప్పలపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్‌పోటీలు ప్రారంభం

**నవతెలంగాణ-నేరేడుచర్ల**



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్‌లో సంధినేని సురేష్ జ్ఞాపకార్థం జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ ప్రారంభించారు.ఈనెల 26 నుండి జూన్ 6 వరకు జరగనున్న ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్టు విద్యానగర్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య, ఆర్ఎంపీ ఇంజమూరు శ్రీకాంత్, కరీముల్లా, పీఏసీఎస్ డైరెక్టర్లు తాళ్ల సురేష్ రెడ్డి, శంకరాచారి, పాల్వాయి కృష్ణమూర్తి, కట్టా గణేష్‌రెడ్డి, చింతమల్ల సైదులు, పాండునాయక్,గూగులోతుసైదానాయక్, పోన్నం సుభేందర్‌గౌడ్, పొన్నం నగేష్,గజ్జల కోటేశ్వరరావు, విద్యానగర్ నిర్వాహకులు చిలకరాజు దుర్గాప్రసాద్, రవి, సతీష్, అఖిల్, వేణు, సాయిరాం, సభ్యులు క్రికెట్ టోర్నమెంట్ పోటీదారులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంక్ అందజేత



**నవతెలంగాణ-మఠంపల్లి**

మండలంలోని రఘునాథ పాలెం గ్రామానికి సాగర్ సిమెంట్స్ యాజమాన్యంవారు ఆదివారం 5000వేల లీటర్ల సామర్థ్యం గలట్రాక్టర్ వాటర్ ట్యాంక్ అందజేశారు. ఈసంద ర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మహమ్మద్ జమీలుద్దీన్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నీటిఎద్దడిని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమ వారు వాటర్ ట్యాంక్ నుఅందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో డీజీఎం హరిదాస్, కొండల్, కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బా రవీందర్‌రెడ్డి, పందిరి పుల్లారెడ్డి, చింతల వెంకట్‌నారాయణ, మాగం నర్సింహారావు, దేవపంగు అచ్చయ్య, కిషన్ నాయక్, పెద్దరాపు పున్నయ్య, సయ్యద్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలి

- **ఎలక్షన్ ప్రక్రియలో మైక్రోఅబ్జరర్స్ పాత్ర కీలకం**
- **కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**



ఎమ్మెల్సీ ఎన్నికలలో మైక్రోఅబ్జర్వ్ పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తూ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మైక్రోఅబ్జర్వర్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే, ఆదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, బీఎస్.లతతో కలిసి కలెక్టర్ మాట్లాడారు.ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వ్ పాత్ర కీలకమైనదని,వీరంతా జనరల్ అబ్జర్వర్ పర్యవేక్షణలో ఉంటూ పోలింగ్ ప్రక్రియను సూక్ష్మంగా పరిశీలిస్తూ పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలన్నారు.ప్రతి పోలింగ్‌కేంద్రాలలో మైక్రోఅబ్జర్వర్లు, ప్రొసీడింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలక్షన్ సజావుగా నిర్వహించాలన్నారు. 11 అంశాలతో కూడిన చెక్ లిస్టును పోలింగ్ రోజున నింపి, పోలింగ్ ముగిసిన తరువాత జనరల్ అబ్జర్వర్కి అందజేయాలని తెలిపారు. అలాగే మరొక ముఖ్య కార్యక్రమం పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించే ముందుగా జంబో బ్యాలెట్ బాక్సులను ఖాళీగా ఉందని ఏజెంట్లకు చూపించాలని, అలాగే పోలింగ్ ముగిసిన తర్వాత సీల్ చేయడం దానిపై ఏజెంట్లతో సంతకాలు తీసుకోవడం కూడా కీలకమైన అంశమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో ప్రతి పోలింగ్‌స్టేషన్‌కు ఒక మైక్రోఅబ్జర్వర్ ప్రతి స్టేషన్‌లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నంత వరకు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని అన్ని పోలింగ్‌కేంద్రాల వద్ద ఒక పోలీసు అధికారులు నియమించడం జరిగిందన్నారు.ఎలాంటి సమస్య తలెత్తినా వారికి తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్‌కేంద్రాల వద్దనే ఉండాలని సూచించారు.శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టపర్యవేక్షణకు జిల్లాలో 27వ తేదీ సాయంత్రం 4గంటల వరకు 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు మాస్టర్ ట్రైన్ రమేష్, మైక్రో అబ్జర్వర్లు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మే 27, 2024 | www.navatelangana.com

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

- రీజినల్ కోఆర్డినేటర్ రజని



నవతెలంగాణ-రాజాపేట

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని యాదాద్రి రీజినల్ కోఆర్డినేటర్ ఎన్.రజిని కోరారు. ఆదివారం ఆమె రాజపేట విలేకరులకు వివరాలు తెలిపారు. యాదాద్రి భువనగిరి, జనగాం, మేడ్చల్ జిల్లాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి, సిఈసి, ఎంఇసి ఒకేషనల్ కోర్సులలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 31వ, తేదీ వరకు ఆన్ లైన్‌లో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంబంధిత వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌డబ్ల్యూఆర్.ఏసి.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండలం గురజాల గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1998-99 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 25 ఏండ్ల తర్వాత కలుసుకున్న వారికి సంతోషానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆప్యాతగా పలకరించుకోని తమ బాల్యజ్ఞపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. నాటి హెచ్ఎం గంజి సాంబయ్య, ఉపాధ్యాయులు కోమటిరెడ్డి రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, రామ్మూర్తి, అశోక్‌లను సన్మానించి మెమోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కందుకూరి కిషోర్‌కుమార్, ఇమ్మడిరాంబాబు, నక్క మల్లేష్‌యాదవ్, కోకచంద్రశేఖర్, అంజయ్య నవీన్, కోకకృష్ణ, కల్యాణి, ఉమారాణి పాల్గొన్నారు.

# దోపిడీలకు వేళాయె..!

- త్వరలోనే ప్రారంభంకానున్న పాఠశాలలు
- లాభార్జనే ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ
- నిబంధనలను పాతర వేస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు
- ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టని ప్రభుత్వం

పోటీ ప్రపంచంలో చదువు'కొన'లేక సామాన్యుల అవస్థలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

త్వరలోనే విద్యాసంస్థలు ప్రారంభం కానున్నాయి. నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యను తమ పిల్లలకు అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షలనే అనువుగా చేసుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు అనేక రకాల ఫీజుల పేరుతో సామాన్యులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాల్లో అడ్మిషన్ వర్క్‌ను నిర్వహించవద్దని జీవో జారీ చేసింది. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు జిల్లాలో జీవోను పక్కకు పెట్టి పాఠశాలల ఉపాధ్యాయుల చేత అడ్మిషన్ వర్క్‌ను యథేచ్ఛగా నిర్వహిస్తున్నాయి. ఈ విద్యాసంవత్సరానికి అడ్మిషన్ల ముసుగులో ఫీజుల మోత ప్రైవేట్ యాజమాన్యాలు అధునాతన బ్రోచర్స్ పెద్ద పెద్ద హెూర్డింగ్స్, ఫ్లెక్సీలతో బహిరంగంగా ప్రాపగండను నిర్వహించుకుంటున్నాయి. ఈ జిల్లాలో కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలు కలిపి 152 ఉన్నాయి. ఈ జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. చదువును వ్యాపార మయంగా మార్చేశాయి. నర్సరీ నుండి పదవ తరగతి వరకు లక్షల్లో ఫీజులు పెట్టి వసూలు చేస్తున్నాయి. ఐఐటి ఫౌండేషన్, టెక్నో, కాన్సెప్ట్ స్కూల్స్ అని సాంప్రదాయానికి దిగారు. ఫీజు మోతతో బెంబేలెత్తిస్తున్నారు. స్కూళ్ల ప్రారంభం కానున్నది దోపిడి మొదలైనది. యాజమాన్యాల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈ పాఠశాలలో చేర్పించేందుకు సాహసం చేయలేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారింది.

**విద్యాహక్కు చట్టం అమలు తుంగలోకి..**

విద్యాకు చట్టం సెక్షన్-6 ప్రభుత్వ నిబంధన ప్రకారం అడ్మిషన్ జరగాలి. సెక్షన్-14 ప్రయివేట్ యాజమాన్యాలు గవర్నమెంట్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో పెట్టాలి. టీచర్లు, నాన్ టీచింగ్ విద్యార్హతలు, వేతనాలకు సంబంధించిన వివరాలను నోటీస్ బోర్డ్‌లో బహిరంగంగా పొందుపరచాలి. విద్యా హక్కు చట్ట ప్రకారం 25శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులకు ఇవ్వాల్సిన రాయితీలను కల్పించడం లేదు. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు నిబంధనలను పాతర వేస్తూ పాఠశాల యాజమాన్యాలు వారి ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచుతూ విద్యార్థి తల్లిదండ్రులను భయాందోళనలకు గురి చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10 శాతం నుండి 30శాతం వరకు ఫీజులు పెంచాలని పాఠశాల యాజమాన్యాలు ఆలోచన చేస్తున్నాయి.

**ఫీజుల నియంత్రణ చర్యలేవి ?**

తెలంగాణలో కార్పొరేట్, ప్రయివేట్ స్కూళ్ల మండల స్థాయి వరకు విస్తరించి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. దీనిపై గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రయివేట్ యాజమాన్యాలకు అనేక పర్మిషన్లు ఇచ్చారు. 2017లో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసింది ఈ కమిటీ నిబంధనలను ప్రకారం 10శాతం ఫీజులు పెంచుకోవాలని సిఫార్సులు చేసింది. ఈ సిఫార్సును ఖాతరు చేయకుండా ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్ల ఆగడాలు అడ్డు లేకుండా ఫీజులు పెంచారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయవద్దు అని విద్యార్థి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలో పకడ్బందీగా అమలు పరిచి తెలంగాణలో ఉన్న విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.



**జిల్లాలో పర్యవేక్షణ లేని జిల్లా విద్యాశాఖ..**

విద్యాశాఖ జారీ చేసిన జీవోను ఖాతరు చేయకుండా ఇప్పటికే అనేక కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు వారి యొక్క అడ్మిషన్లను ప్రారంభించుకున్నాయి. జిల్లాలో చౌటుప్పల్, భువనగిరి, మోత్కూర్, బీబీనగర్, వలిగొండ ప్రాంతాల్లో కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాలలను ప్రారంభించుకొని అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. జిల్లాలో అన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు సిండికేట్ గా ఉండాలని నిర్ణయించుకున్నాయి. స్టేషనరీ వస్తువులను పాఠశాలలో డంపు చేసుకుని విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమ్మడానికి ఉంచారు. జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ఫీజుల నియంత్రణ, ప్రైవేటు పాఠశాలల ఆగడాలను అరికట్టడంలో విఫలం చెందింది. ఫీజుల నియంత్రణ పైన, చర్యలు చేపట్టి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజానికం కోరుకుంటున్నారు.

**నిబంధనలు పాటించని పాఠశాలలపైన చర్యలు తప్పవు: జిల్లా విద్యాశాఖ అధికారి డా.కే నారాయణరెడ్డి**

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాలలు నడుపుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలపైన కఠిన చర్యలు తప్పవని, ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేస్తామని జిల్లా విద్యాధికారి కే నారాయణరెడ్డి హెచ్చరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే జిల్లాలో ఫీజు నియంత్రణకు కమిటీలు వేస్తామని తెలిపారు.

## అకాల వర్షంతో అపార నష్టం

నవతెలంగాణ-చండూరు



చండూరులో..

ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షంతో చండూరు మండలంలో అపారనష్టం వాటిల్లింది. మండలంలోని కొండాపురం గ్రామంలో ఇప్ప మల్లయ్య తన వ్యవసాయ బావి వద్ద ఐదుగొర్రెలు మృత్యువాతపడ్డాయి. బంగారుగడ్డ గ్రామంలో పాల్వాయి జైపాల్‌రెడ్డి ది పైకప్పు రేకులు పూర్తిగా లేచిపోయాయి. అదే గ్రామంలో గాలి బీభత్సవానికి విద్యుత్ స్తంభాలు తెగిపడ్డాయి. నేర్మట గ్రామంలో నారపాక రాములు ఇంటి కప్పు లేచిపోయింది. స్థానిక రాజీవ్ కాలనీలో పున్న రామలింగం పైకప్పు లేచిపోయింది.

**నల్లగొండటౌన్** :నల్గొండ పట్టణంలో ఆదివారం సాయంత్రం భారీ వేగంతో వీచిన గాలుల వలన ఇంటి పైకప్పు రేకులు లేచిపోవడం వాహనదారులకు గాయాలయ్యాయి. ఇంటి పైకప్పులు లేచి నిరాశ్రయులైన అనేకమంది వారిని ఇళ్లను సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్దబండలో పరిశీలించి వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని పట్టణ కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. పెద్దబండలో దోరేపల్లి సైదులు, బోళ్ల బ్రహ్మయ్య, చెరుకు వెంకటకృష్ణ ఇళ్లు కూలిపోయి ఫ్రిడ్జ్, కూలర్ ధ్వంసమై ఇబ్బందులు పడుతున్న వారిని పరామర్శించారు. పెద్దబండలో ఇంటి పైకప్పు రేకు వచ్చి పడి మద్రి భరత్, ఖమ్మంపాటి మారయ్య తలకు గాయాలు కావడం జరిగింది. గొల్లగూడ, పెద్దబండ, లెప్రసి కాలనీలో పలు చోట్ల తీవ్రమైన గాలి దుమారం వలన ఇండ్లు ధ్వంసమయ్యాయి. విద్యానగర్‌లో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. అనేక చోట్ల చెట్లు కూలిపోయి వాహనాల మీద పడి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్‌హషం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లిసత్తయ్య, తుమ్మలపద్మ మాట్లాడారు.. ప్రభుత్వం రెవెన్యూ సిబ్బంది తక్షణమే నష్టపోయిన కుటుంబాలను పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని, నిరాసులైన వారికి తక్షణమే ఆశ్రయం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈవిషయమై నల్లగొండ తహసీల్దార్‌కు గాలిదుమారం వల్ల జరిగిన నష్టం, నిరాశ్రయులైన వారిని ఆదుకోవడం కోసం ఫోన్ చేయగా ఎమ్మెల్సీ ఎన్నికల బిజీలో ఉన్నామని, ఫొటో పంపించమని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి అధికార యంత్రాంగం ఎన్నికల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నష్టపోయిన కుటుంబాలను పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గాదె నర్సింహ, మన్నె శంకర్, శ్రీనివాసచారి, తెలకలపల్లి శ్రీను, కొత్త అశోక్ ఆమంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**వ్యక్తి గల్లంతు**

**నేల కూలిన చెట్లు.. విద్యుత్ కు అంతరాయం**

**కొట్టుకుపోయిన రేకులు.. నేలమట్టమైన ఇళ్లు**

**నల్గొండకలెక్టరేట్** : నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులకు పలు మండలాలలో చెట్లు కూలిపోయాయి.



నల్లగొండ జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో చెట్లు నేలకొరిగాయి. నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పానగల్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లగా వచ్చిన గాలి దుమారానికి ఇద్దరు వ్యక్తులు జెర్రిపోతుల మహేష్, పెరికే రాము బయట పడగా కొడదల సైదులు గల్లంతయ్యాలడు. దీనితో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అంతే కాకుండా పట్టణంలోని 19వ వార్డుకు చెందిన కొప్పోలు సురేందర్ ఇంటి పైకప్పు రేకులు కొట్టుకుపోగా పడిన వర్షానికి వంటసామగ్రి, బియ్యం తడిసి ముద్దయ్యాయి. కుటుంబసభ్యులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా గాలి బీభత్సానికి చిరిగిపోయింది. కలెక్టరేట్ ప్రాంగణంలో పలుచెట్లు నేలకొరిగాయి. కలెక్టరేట్ ప్రధాన ద్వారానికి ఇరువైపులా ఉన్న చెట్లు విరిగిపోయాయి. చెట్టు విరిగి గోడపై పడటంతో గోడ కూలిపోయింది. కలెక్టరేట్ లోపల జనరేటర్ పక్కనే ఉన్న తాటిచెట్టు బైక్‌పై విరిగిపడింది. అదేవిధంగాడి డీపీఆర్ఓ కార్యాలయం పక్కనే ఉన్న మరొక చెట్టు విరిగిపోయింది. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని గొల్లగూడలో ఇంటి రేకులు పూర్తిగా కొట్టుకుపోయాయి. పానగల్‌లో చెట్లు విరిగి పడటంతో ప్రధాన విద్యుత్ లైన్లు తెగిపోయాయి. అంతేకాకుండా పెద్ద బండలో గొల్ల బ్రహ్మయ్య ఇండ్లు పూర్తిగా కూలిపోయింది. ఓ వ్యక్తి తలకు గాయమైంది. శ్రీనగర్ కాలనీలో రేకులు కొట్టుకుపోవడంతో ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు తడిసిపోయాయి. నల్లగొండ బస్టాండ్ లో పార్కింగ్ షెడ్ కూలి బైకులపై పడింది. ఎలక్ట్రిసిటీ గెస్ట్‌హౌస్‌లో చెట్టు కూలి వాహనంపై పడింది. అంతేకాకుండా నల్లగొండ పట్టణంలోని కూడళ్లలో ఏర్పాటుచేసిన హోర్డింగులు కొట్టుకుపోయాయి.

## ఇళ్లు కూలిపోయిన పేదలకు నష్టపరిహారం అందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్గొండ మండలంలోని పలు గ్రామాలలో రేకుల ఇళ పైకప్పులు పూర్తిగా లేచిపోయి ధ్వంసమయ్యాయని, అనేక ఇళ్లు కూలిపోయాయని, పూర్తిగా కూలిన ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో చందనపల్లి ఇతర గ్రామాలలో తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు. చందనపల్లిలో గ్రామంలో దాసరి లలిత ఇల్లు పూర్తిగా ధ్వసంమైందన్నారు. గుడిసెలు గాలికి ఎగిరిపోయాయని కరెంట్ పోల్స్ కూలినవి విపరీతమైన నష్టం జరిగిందన్నారు. కూలిన ఇండ్లకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రెవెన్యూ యంత్రాంగం నష్టాన్ని అంచనా వేయడంలో సిబ్బందిని కేటాయించాలని పేర్కొన్నారు. నల్లగొండ తహసీల్దార్‌కు ఫోన్‌లో విషయం తెలియజేయగా ఎన్నికల పనిలో ఉన్నామని పేర్కొన్నారని తెలిపారు. వెంటనే అన్ని గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించి కూలిన ఇళ్లను గుర్తించాలన్నారు. విరిగిన కరెంట్ పోల్స్ వెంటనే నూతనంగా నిర్మించి విద్యుత్ సరఫరా అందించాలని తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న సీనియర్ ఐఏఎస్ అధికారి

నవతెలంగాణ-రాజపేట

శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని ఆదివారం సీనియర్ ఐఏఎస్ అధికారి, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమలు, పీషరీష్ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆధార్ సిన్హా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. 20 సంవత్సరాల తరువాత లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్నట్లు మంచి ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషం కలిగించినట్లు దేవాలయం చాలా బాగుందని మంచి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం, డి డాక్టర్ శ్రావన్ కుమార్, జిల్లా పీషరీష్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారామ్, డాక్టర్ శివరామకృష్ణ, శ్రీనివాస్, విజయడైరీ మేనేజర్ మహేష్, రాజు, సురేష్, వెంకటేష్, సతీష్, కుమార్, నర్సింహా ఉన్నారు.

## ఆస్పత్రిలో చేర్పించి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలో మృతుల కుటుంబాలకు సాయం చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న గౌటే ఫౌండేషన్ చైర్మెన్ లక్ష్మణ్ ఆదివారం తీవ్ర అనారోగ్యానికి గురైన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించి ఆర్థిక సాయం అందించారు. రాజపేట మండల కేంద్రానికి చెందిన దొంతి మహేష్ అనుకోకుండా బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ కావడంతో అతన్ని గౌటె ఫౌండేషన్ సభ్యులందరూ తీసుకపోయి ఆర్‌విఎం హాస్పిటల్‌లో చేర్పించారు. అంతేకాకుండా అతనికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి ధైర్యాన్ని నిలిపారు. ఈ కార్యక్రమంలో గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్, సున్నం బట్టి రాజు, కూతురు లింగం, రాజు, గౌటే కృష్ణ, కూతురు వినయ్, గౌటే భాస్కర్, గౌటే అరుణ్ , దార్ల నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాజాపేట



మండల పరిధిలోని రఘునాథపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ ఎస్-ఎస్‌సి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం రఘునాథపురంలోని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల క్రితం విద్యార్థి దశలలో ఎన్నో మధురమైన జ్ఞాపకాలను నెరవేసుకుంటూ గుర్తు చేసుకుంటూ ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరపడం జరిగింది. అందరి యొక్క యోగ క్షేమాలు తెలుసుకోవడం ద్వారా అదేవిధంగా అందరి ప్రేమ అనురాగాలు ఈ సమ్మేళనంలో గుర్తు చేసుకున్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఉదయము 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్**

**ఓటు హక్కు వినియోగించుకోనున్న 4.63 లక్షల మంది పట్టభద్రులు**

**పోలింగ్‌స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వరంగల్, ఖమ్మం,నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫాన్సెస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రంలో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్‌సిబ్బంది తరలింపు ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు నల్గొండ జిల్లాతో పాటు ఎన్నికలు జరిగే 12 జిల్లాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు జరుగుతుందని, నియోజకవర్గ పరిధిలో మొత్తం నాలుగు లక్షల 63839 మంది ఓటర్లు నమోదై ఉన్నారన్నారు. వారు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, ముఖ్యంగా ఇతర ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికల కు తేడా ఉందని, ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయాల్సి ఉంటుందని, ఎంఎల్‌సీ ఎన్నికల్లలో ఎలా ఓటు వేయాలో క్షుణ్ణంగా తెలుసుకోవాలని తెలిపారు. ఇందుకు గాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే విషయంపై ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోస్టర్‌తో పాటు, ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటరు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా 1,2,3,4,ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్లో పరిధిలో 144 సెక్షన్ విధించడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అన్ని పార్టీలకు, పోటీలో ఉన్న అభ్యర్థులకు వివరాలన్నింటిని ఇదివరకే తెలియజేయడం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, నల్గొండ, మిర్యాలగూడ, చండూరు, దేవరకొండ ఆర్డీఓలు, డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, ఇతర అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు వేయండిలా

- ఓటు వేసే సమయంలో నిబంధనలు తప్పనిసరి కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వరంగల్,ఖమ్మం,నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే సందర్భంగా చేయదగినవి, చేయకూడని, పాటించాల్సిన నియమాలను తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఆదివారం వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్‌తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్ ను మాత్రమే ఉపయోగించాలి. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2,లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాలి మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1 వ అంకెను, ఒక అభ్యర్థి కి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందని ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్‌లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలి ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, మార్క్ చేయాలి

**ఓటర్లు చేయకూడని అంశాలు....**

బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు (1 ) వ సంఖ్య ఇవ్వకూడదు. బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదు. ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలి. ఓటరు బ్యాలెట్ పేపర్ పై పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని రాయకూడదు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు. ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదు. బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలి. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నెంబర్ మార్కు చేయకూడదు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-చండూరు

నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. ఆదివారం చండూరు మండలపరిధిలోని నేర్మట గ్రామంలో గాలి దుమారానికి, ఈదురుగాళ్లతో కూడిన వర్షం పడడంతో పలు గ్రామాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి దుమారానికి, ఈదురుగాలులతో వర్షం పడడంతో ఇంటిపై కప్పు రేకులు ఎగిసి పడ్డాయని, వెంటనే ఆ కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. నేర్మట గ్రామంలో నారపాక రాములు తండ్రి సాయిలు, నారపాక జంగులు తండ్రి సాయిలు, ఈరగట్ల నరసింహ తండ్రి మల్లయ్య వీరి ఇండ్లు గాలి దుమారానికి, ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో వీరి ఇండ్లు పూర్తిగా రేకులు కూలిపోయాయని, తక్షణమే వీరి కుటుంబాలకుప్రభుత్వం ఆర్థికసాయం అందించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. నేర్మట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నారపాకరాములు వీరి ఇంట్లో నాలుగుక్వింటాళ్ల బియ్యం తడిసిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకన్న, రాములు, దానయ్య, శంకరయ్య, జంగయ్య, లింగాలు, నాగరాజు, నర్సింహ పాల్గొన్నారు.

## గానకోకిల బెల్లి లలిత

నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 25వ వర్ధంతి సందర్భంగా ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ ఆదివారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటనే తన జీవితంగా మలుసుకొని చివరి శ్వాస వరకు, తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, సగ్గు లక్ష్మణ్, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు

- ధర్మదర్శనం భక్తులకే ప్రాధాన్యత: ఈఓ భాస్కర్‌రావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వారాంతపు సెలవులు పురస్కరించుకొని భక్తులు కాలినడకన సొంత వాహనాలు ఆటోలో బస్సుల ద్వారా అత్యధిక సంఖ్యలో తరలివస్తున్నారని వారందరికీ అన్ని రకాల సౌకర్యాలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈవో ఏం భాస్కరరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి రోజుకు సుమారు లక్ష యాభై వేల మంది దర్శనం చేసుకున్నారని. ఆదివారం ఒక్కరోజే 81 వేల మంది దర్శనం విచ్చేశారన్నారు. కొండపైన సరైన పార్క్ సౌకర్యం లేకపోవడంతో కొండకిందనే వెహికల్ పార్కింగ్ చేయించి మూడు రోజుల్లో రోజుకు 25 నుండి 30 బస్సుల చొప్పున ఉచిత బస్సులు ఏర్పాటు చేసి కొండపైకి మూడు రోజుల్లో సుమారు 80 వేల మంది భక్తుల్ని కొండపైకి చేర్చామన్నారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యం టాయిలెట్లు మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. శనివారం సాయంత్రంతో క్యూ లైన్ మంది బాధపడిన ఇరువురు భక్తులను ప్రత్యేక బ్యాటరీ వెహికల్ ద్వారా బయటకు తీసుకువచ్చి పదమ చికిత్స అనంతరం సొంత వాహనం వద్దకు పంపామన్నారు. ఆదివారం ఒక్క రోజే భక్తుల నుండి కోటి రూపాయలు ఆదాయం సమకూరిందన్నారు.

## వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

అమెరికా ఈస్ట్ కోస్ట్ యూనివర్సిటీ (న్యూయార్క్) మీడియా, కమ్యూనికేషన్ రంగాలలో కృషి చేసిన జర్నలిస్ట్, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ పూర్వ ప్రజా సంబంధాల అధికారి వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాద్ తాజ్ దక్కన్ హెూటల్‌లో జరిగిన యూనివర్శిటీ కార్యక్రమంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన 10 మందికి గౌరవ డాక్టరేట్‌లను, 35 మందికి "భారత్ కే అన్మోల్" అవార్డులను తెలంగాణా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా మిస్ ఆసియా ఇంటర్నేషనల్ రష్మి ఠాకూర్, యూనివర్సిటీ ప్రతినిధులు హాజరైనారు. వాకిటి మధు గతంలో జర్నలిస్ట్ గా, ఆకాశవాణిలో సహాయ కార్యక్రమాల నిర్వాహకుడిగా, హైదరాబాద్ దూరదర్శన్‌లో న్యూస్ రీడర్‌గా, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యునిగా, ఎఫ్‌డీసిలో స్క్రిప్ట్ రైటర్ గా పనిచేశారు. గతంలో ప్రజా సంబంధాలపై రెండు పుస్తకాలను, భారతీయ సినిమా పై ఒక పుస్తకాన్ని రచించారు. ప్రస్తుతం వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుడిగా, భారత ప్రజా సంబంధాల సొసైటీ జాతీయ సభ్యునిగా పనిచేస్తున్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

- దేవాలయ అభివృద్ధికి రూ.5 లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందమాంబల కల్యాణం ఆదివారం దేవాలయం ప్రాంగణంలో కన్నుల పండుగలా జరిగింది. దేవాలయ స్థాపన జరిగి ఆరేండ్లు పూర్తయిన సందర్భంగా బ్రహ్మంగారికల్యాణ వేడుకలు జరిగాయి. ఈ వేడిగలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి రూ.5 లక్షలు విరాళంగా ప్రకటించారు. దేవాలయ చైర్మెన్ దంపతులు చొల్లేటి బ్రహ్మా చారి సుభద్ర, గుంటోజు రమేష్ దంపతులు, గడగోజు కృష్ణమాచారి జయలక్ష్మి దంపతులు పీటలపై కూర్చున్నారు. అర్చకులు బేథోజు సత్యనారాయణ, సిద్ధాంతినాగార్జున, సత్యనారాయణ శర్మ, అనంతాచార్యులు కల్యాణ తంతు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులు పెండోట సోము, సలహాదారులు, వైస్‌చైర్మన్ గుంటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసచారి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య మద్దోజు సుధీర్‌బాబు, దేవాలయ ధర్మకర్తలు భిక్షమాచారి, గడగోజు సత్యనారాయణ, నాగాచారి, మండలోజు యాదాచారి, జానాచారి, పాల్గొన్నారు.